విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

నూతన కమిషనర్‌గా రాము బాధ్యతలు

విశాలాంధ్ర - మండపేట : మండపేట మున్సిపాలిటీకి నూతన కమిషనర్‌గా బొడ్డేపల్లి రాము శనివారం బాధ్య తలు చేపట్టారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా గతంలో మున్సిపల్ కమిషనర్‌గా ఇక్కడ పనిచేసిన త్రిపర్ణ రామ్‌కుమార్ బదిలీపై అనంతపురం జిల్లా ధర్మవరం మున్సిపాలిటీకి వెళ్లగా ఆయన స్థానంలో బి. రాము బాధ్యతలు స్వీకరించారు. వైజాగ్ నగరపాలక జోనల్ కమిషనర్‌గా పనిచేసిన ఈయన బదిలీపై మండపేట వచ్చారు. ఈ సందర్భంగా ఆయన బాధ్యతలు స్వీకరించడానికి ముందు వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. మున్సిపల్ ఆర్ఐ వంక ప్రభాకర్ చౌదరి దగ్గరుండి స్వామి వారి దర్శనం చేయించారు. కొత్త కమిషనర్‌గా తొలిసారి మండపేటలో అడుగు పెట్టిన ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయంలో అడుగు పెట్టారు. మున్సిపల్ మేనేజర్ టి.కనకరాజు ఆధ్వర్యంలో సిబ్బంది ఆయనకు ప్రేమ పూర్వక ఆహ్వానం పలికారు. మేనేజర్ కనకరాజు విభాగాల వారిగా కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందిని పేరు పేరున పరిచయం చేశారు. ఈయన రాజాం, పిఠాపురం, పాలకొండ, ఆముదాలవలస మున్సిపాలిటీల్లో కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2018లో అనకాపల్లి జోనల్ కమిషనర్ గాను, 2019లో మధురవాడ, 2022లో భీమిలిపట్నంలో విశాఖ జీవీఎంసీ జోనల్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేసి అక్కడి ప్రజల మన్ననలు పొందారు. తాజాగా మండపేట మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాము మీడియాతో మాట్లా డుతూ పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రజలంతా తనకు సహకరించాలని కోరారు. ప్రజలకు అన్ని రకాల సేవలు సకాలంలో అందించడమే కాకుండా పట్టణానికి కొత్త రూపురేఖలు తెచ్చి సుందర మండపేటగా తీర్చిదిద్దుతానని తెలిపారు. పారిశుధ్యం మెరుగు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి సౌకర్యాలపై ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక దృష్టి పెడతానని పేర్కొన్నారు.

ఆందోళనకారులపై చర్యలు తప్పవు

విశాలాంధ్ర - అమలాపురం : ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామం వద్ద శుక్రవారం నుండి ఆందోళన పేరుతో వేదాంత కంపెనీకి చెందిన రోజు వారి కార్యకలాపాలను అడ్డుకొని, వారి ఉద్యోగులను విధి నిర్వహణలకు వెళ్ళనివ్వకుండా నిరోధిం చినందుకు గాను, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు గాను సంబంధిత ఆందోళనకారులపై ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని అమలాపురం డిఎస్పీ అంబికా ప్రసాద్ తెలిపారు. ఈ కేసులో అందర్నీ గుర్తించి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వీరబాబు నేతృత్వంలో ఉప్పలగుప్తం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె మనోహర జోషి ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలు చేసుకోవాలి గాని, ఇతరుల చట్టబద్ధమైన కార్యక్రమాలకు అడ్డంకులు కలిగించటం సరైనది కాదు అని డిఎస్పీ అన్నారు. గ్రామస్తుల సమస్యల పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఈనెల 13వ తేదీన సమావేశాన్ని ఏర్పాటు చేసిన విషయం గ్రామస్తులందరికీ తెలిసిందే నన్నారు.

జయహో బీసీ సమావేశం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలో ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించు సమావేశంలో తాళ్ళరేవు మండలంలోని 17 పంచాయతీల నుంచి బిసిల ఉపకులాలు నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో రావాల్సిందిగా తాళ్ళరేవు మండల బిసి సెల్ అధ్యక్షుడు జిత్తుగ శ్రీనివాసరావు మల్లవరంలో జరిగిన గ్రామ కమిటీ సమావేశంలో పిలుపు ఇచ్చారు. శనివారం ఉదయం నుంచి మండలంలోని అన్ని పంచాయతీల్లో గల గ్రామ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి), అమలాపురం పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షుడు వాడ్రేవు వీరబాబు, అధికార ప్రతినిధి టేకుమూడి లక్ష్మణరావు, కార్యాలయ కార్యదర్శి మందాల గంగ సూర్యనారాయణ, వాశంశెట్టి శ్రీనివాసరావు, దున్నా మురళి, చంటి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాలో అమలాపురం కాంగ్రెస్ కార్యకర్తలు

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వతేదీన సాయంత్రం ఢిల్లీలో జరిగిన ధర్నాలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏపిసిసీ జనరల్ సెక్రటరీ అయితా బత్తుల సుభాషిణితో పాటు పలువురి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక తరగతి హోదా విభజన చట్టంలో హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

మెగా డీఎస్సీ కాదు...దగా డీఎస్సీ

విశాలాంధ్ర - అనపర్తి : గత ఎన్నికలకు ముందు సీఎం జగన్మోహన్ రెడ్డి డీఎస్సీ ప్రకటిస్తాం,అనేకమందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 57 నెలలు అయిన తర్వాత మెగా డిఎస్సి అని ఒక ప్రకటన ఇచ్చారని, ఇది మెగా డిఎస్సి కాదు దగా డిఎస్సీ అని రాష్ట్ర టిడిపి ఉపాధ్య క్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో నల్లమిల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో 50వేల 892 ఖాళీలు ఉంటే నేడు కేవలం 6,100 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపానెరు. భవిష్యత్తులో టిడిపి, జనసేన కూటమి రాష్ట్రంలో అద్భుత విజయం సాధించి 160 సీట్లతో ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏపీ ప్రజల ఆకాంక్షలు, అవసరాలు తీర్చడమే కాకుండా రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని సమాంతరంగా నడిపించి రాష్ట్రాన్ని అగ్రగామిలో నిలిపేందుకు కృషి చేయడం జరుగుతుందని రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు తమలంపూడి సుధాకర్‌రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నల్లమిల్లి సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మామిడిశెట్టి శ్రీను తదితరులు ఉన్నారు.

ఖైదీల్లో పరివర్తన ఎంతో అవసరం

విశాలాంధ్ర - పెద్దాపురం : నేరాలు చేసి శిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో పరివర్తన ఎంతో అవసరమని రాజమహేంద్రవరం సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష కుమారి అన్నారు. శనివారం పెద్దాపురం సబ్ జైలులోని ముద్దాయిలకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రత్యూష కుమారి మాట్లాడుతూ నేరాలు చేసి శిక్ష అనుభవించిన తరువాత మళ్ళీ నేరాలకు పాల్పడడం తగదన్నారు. అటువంటి వారికి శిక్ష మరింత కఠినంగా ఉంటుందని, ఖైదీలు పరివర్తన చెందల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ముద్దాయిలకు అందుతున్న భోజన వసతి, సౌకార్యలను ఆమె పరిశీలించారు. ఆమె వెంట మానవ హక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ, జైలు సిబ్బంది ఉన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ సత్వరం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాల పంపిణీ పథకం క్రింద లబ్దిదారుల అర్హత పరిశీలన, అనువైన స్థలాల సేకరణ ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కోర్టు హాలులో జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాల పంపిణీ పథకం అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో అక్రిడిటెడ్ జర్న లిస్ట్‌ల నుండి నిర్ధేశిత గడువులోపున అందిన దరఖాస్తులపై మండలాల వారిగా క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి అర్హులైన వారి జాబితాలను క్రోడీకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్డిఓలను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హులైన వారికి ఒక్కొక్కరికీ 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల పంపిణీకి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ భూమి లేని మండలాల్లో అవసరమైన మేరకు, జర్నలిస్ట్ లకు అనువైన ప్రయివేట్ భూములను సేకరించాలని సూచించారు. . సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ భూసేకరణలో ప్రతిపాదనలలో సామాజిక అవసరాలు, పౌర సదుపాయల అభివృద్ధికి ప్రణాళికలు, నిధుల అవసరాలను కూడా పొందుపరచాలని ఆర్డిఓలకు సూచిం చారు. పెద్దాపురం డివిజన్ పరిధిలో అవసరం మేరకు ప్రభుత్వస్థలాలు అందుబాటులో ఉన్నాయని, భూసేకరణ అవసరం లేదని ఆర్డిఓ జె.సీతారామారావు తెలిజేశారు. కాకినాడ డివిజన్ పరిధిలో కాకినాడ అర్బన్, రూరల్ మండలాలు మినహా అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని, ఈ రెండు మండలాల జర్నలిస్ట్‌ల కొరకు పండూరు, సామర్లకోటలలో భూము లను గుర్తించామని కాకినాడ ఆర్డిఓ ఇట్ల కిషోర్ తెలియజేశారు. ఈ గుర్తించిన భూములను సమావేశానంతరం పరిశీలించి తమ అభిప్రాయాలను తెలిజేయాలని జర్నలిస్ట్ సభ్యులను జిల్లా కలెక్టర్ కోరారు. తదుపరి సమావేశానికి నిర్దిష్ట ప్రతిపాదనలతో రావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి డిఆర్‌ఓ కె శ్రీరమణి, జిల్లా సమాచార పౌర సంబంధ అధికారి డి నాగార్జున, జర్నలిస్ట్ సభ్యులు లక్కింశెట్టి శ్రీనివాసరావు, వాడ్రేవు శ్రీనివాస ప్రసాదరావు, మచ్చా ప్రకాష్ పాల్గొన్నారు.

హెల్త్ అసిస్టెంట్ చిట్టిబాబు గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో ప్రజారోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్‌గా అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న పొడుగు చిట్టిబాబు శనివారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబీకులు, అధికారుల వివరాలు ప్రకారం మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో శానిటరీ ఇన్‌చార్జి ఇన్స్పెక్టర్‌కు సహాయకుడిగా విధులు నిర్వర్తిస్తున్న చిట్టిబాబు విధులు నిర్వర్తించి 3గంటల సమయంలో ఇంటికి వచ్చి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండె పోటుకు గురయ్యాడు. కుటుంబీకులు స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. చిట్టిబాబు గతంలో 4వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా పదవిని నిర్వర్తించారు. తదుపరి స్థానిక మున్సి పల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. అకాల మృతికి మున్సిపల్ కమిషనర్ జె రామారావు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది, దిగ్భ్రాంతికి గురయ్యారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చిట్టిబాబు మృత దేహానికి నివాళులు అర్పించారు. ఆయన మృతికి మున్సిపాలిటీ పరిధి లోని పలువురు కౌన్సిలర్‌లు, పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

సరిపల్లిలో నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం సరిపల్లిలో గ్రామ సర్పంచ్ గెద్దం స్వరూప సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం అమలాపురం శ్రీహర్ష హాస్పిటల్, అనిల్ ఆర్థో అండ్ ప్లాస్టిక్ సర్జరీ హాస్పటల్‌చే ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామపంచాయతీ దగ్గర ప్రజలు ఉచిత వైద్య శిబిరంలో ఉపయోగించుకోవాలని తెలిపారు.

దుకాణములు, వ్యాపార సంస్థలన్నీ కార్మిక శాఖ లైసెన్సులు పొందాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : తూర్పుగోదావరి జిల్లాలోని దుకాణములు, వాణిజ్య, వ్యాపార, సంస్థలు, మోటార్ రవాణా వాహన యాజమాన్యాలు, భవన, ఇతర నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టు లేబర్ ని వినియోగించే కాంట్రాక్టర్లు, ప్రధాన ఎంప్లాయర్లు అంతర్రాష్ట్ర వలస కార్మికులను వినియోగించే సంస్థలు యజమానులు విధిగా కార్మిక చట్టాల కింద ఫిబ్రవరి నెల 29వ తేదీ లోపు ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చట్టం 2015 కింద రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొంది ఉండాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.యస్.యం. వల్లి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయంలో ది చాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.యస్.యం. వల్లి మాట్లాడుతూ ఆయా సంస్థలన్నీ విడి విడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ ఆక్ట్, 2015 క్రింద కార్మిక చట్టాలన్నింటికీ ఒకే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ / లైసెన్సు పొందే వెసులుబాటు ఉన్నదని తెలిపారు. ఇది వరకే కార్మిక చట్టాల క్రింద రిజిస్ట్రేషన్ చేసుకున్న సంస్థలు వాటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను రెన్యువల్ చేసుకోవాలని కూడా ఈ సందర్భంగా ఆయన కోరారు. ఫిబ్రవరి నెల 29 వ తేదీలోపు ఈ విధముగా రిజిస్ట్రేషన్ చేసుకొవాలని , ఒక ఈలోగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందకపోతే చట్టపరమైన చర్యలకు గురి అవుతారని తెలియ చేశారు. ఈ సమావేశంలో రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, యజమానులు, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

దంత వైద్యంలో ప్రోస్థొడాంటిక్ కీలకం

- లెనొర దంత కళాశాలలో ముగిసిన జాతీయ సదస్సు

విశాలాంధ్ర - రాజానగరం : దంత వైద్యంలో ప్రోస్థొడాంటిక్(కృత్రిమ దంతాల విభాగం) ఎంతో కీలకమని ఐపీఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సురేష్ సజ్జన్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని కెఎల్ఆర్ లెనొర దంత వైద్య కళాశాలలో ఇండియన్ ప్రోస్థొడాంటిక్ సొసైటీ(కృత్రిమ దంతల విభాగం) ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బి.లక్ష్మణరావు అధ్యక్షతన కృత్రిమ దంతల విభాగంలో గత రెండు రోజులుగా జరిగిన 10వజాతీయ ముగింపు సదస్సుకు శనివారం ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కృత్రిమ దంతల ఆధునీకరణ పై నూతన విద్యా విధానం దేశంలోని వివిధ వైద్య నిపుణులు అందించిన సందేశాలను కొనియాడారు. కృత్రిమ దంతల విభాగం సమాజంలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు.సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఇండియన్ ప్రోస్థొడాంటిక్ సొసైటీ జాతీయ సదస్సుకు దేశం నలుమూలల నుంచి 215 మందికిపైగా ప్రోస్థొడాంటిక్ నిపుణులు, పిజి విద్యార్థులు రావడంతో పాటు 65 సైంటిఫిక్ పేపర్స్ ప్రెజెంటేషన్ అందించగా వారికి 14 ఉన్నత ప్రెజెంటేషన్లకు అతిథులు చేతులు మీదుగా మెడల్స్ మరియు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ ఏపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శేషారెడ్డి, లెనోరా దంత కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ విశ్వప్రకాష్ శెట్టి, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బి. లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ టీఎస్‌వీ సత్యన్‌నారాయణ, సైంటిఫిక్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కొండక, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన అధ్యాపకులు, పిజి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర -కొవ్వూరు : మార్చి9వ తేదీన కొవ్వూరులోని కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాజీ పడే క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు బకాయి కేసులు తదితర కేసులను చేసుకోవాలని ఆయన తెలిపారు దీనివల్ల డబ్బు సమయం ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

అవగాహనతో నివారణ సాధ్యం

మొదటి ఏడాది మెడికో లతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : క్యాన్సర్ నివారణ కోసం సంరక్షణ అంతరాన్ని అధిగమిద్దాం నినాదంతో 2024 లో క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా బి. సౌభాగ్య లక్ష్మి పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో క్యాన్సర్ అవగాహన ర్యాలీలో మెడికో లు, వైద్యులు, ఇతర వైద్య,ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. సౌభాగ్య లక్ష్మి మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 14 లక్షలకు పైగా కొత్త కేసులు వెలుగు చూసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్వ) గణాంకాలు వెల్లడించాయి. ఆ కారణంగా 9 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. పురుషుల్లో పెదవి- నోరు, ఊపిరితిత్తులు, అన్నవాహిక క్యాన్సర్లు , మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార (సర్వై కల్), అండాశయానికి సంబంధించిన క్యాన్సర్లు ఎక్కువగా నమోదవుతున్నట్టు తెలిపారు. కమ్యూనిటీ మెడిసిన్ ప్రధాన అధికారి డా వివి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, క్యాన్సర్ మహమ్మారి పట్ల అవగాహన కలిగి ఉండడం తో పాటు, పొగాకు, మత్తు పదార్థాలను దూరంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వంటి పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ ర్యాలీలో వైద్య కళాశాల ప్రొఫెసర్లు, లెక్చరర్స్ , వైద్యాధికారులు డాక్టర్ కేవి ఫణి మాధవి , డాక్టర్ వి. సూర్యా రావు, డాక్టర్ ఆర్. సురేంద్ర బాబు, డాక్టర్ కే. దీప్తి , డాక్టర్ జి. స్రవంతి, శ్రీనివాస మూర్తి , శివ ప్రసన్న , పేరయ్య శాస్త్రి , ఆర్. శ్రీనివాస్, మొదటి ఏడాది మెడికో లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

విశాలాంధ్ర - గోపాలపురం : విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని హుకుంపేట శ్రీమతి హోత కామేశ్వరమ్మ జిల్లా పరిషత్ హైస్కూల్ హుకుంపేట దాత శ్రీ హోతా రాజా కోరారు. శనివారం స్థానిక శ్రీమతి కోత కామేశ్వరమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు దాత హోతా రాజ ఆర్థిక సహకారంతో పాఠశాలకు సుమారు 70 వేల రూపాయల ఖరీదు చేసే కంప్యూటర్, ప్రింటర్, దానికి సంబంధించిన సామాగ్రి పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా దాత రాజా మాట్లాడుతూ విద్య ద్వారానే ప్రతి మనిషికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. అచ్యుత మోహన్‌రావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బిక్కవోలు నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ శ్రీ రాయపాటి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి తహసీల్దారుగా రాజ్ కుమార్

విశాలాంధ్ర - యు. కొత్తపల్లి : కొత్తపల్లి తహసీల్దార్‌గా కె. రాజ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లా మండవల్లి మండలం నుండి ఇక్కడకు వచ్చినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తాని తెలిపారు. కింద స్థాయి ఉద్యోగులతో సమన్వయంతో పని చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు.

గొల్లప్రోలు మండల ఎమ్మార్వోగా ఉదయ్ భాస్కర్

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండల తహసీల్దార్‌గా ఎమ్ ఉదయ్ భాస్కర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి నుండి ఆయన బదిలీపై గొల్లప్రోలుకి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛాన్ని అందించి ఘన స్వాగతం పలికారు.

కాండ్రకోటలో మూగజీవాలపై వింత జంతువు దాడి

విశాలాంధ్ర - పెద్దాపురం : మండలంలోని కాండ్రకోట గ్రామంలో క్షుద్ర పూజల వదంతులు దావానంలా వ్యాపిస్తుండగా శనివారం అర్ధరాత్రి ఓ ఇంట్లో మేకపై గుర్తుతెలి యని వింత జంతువు దాడి చేసిన ఘటనలో మేక మృతి చెందింది. స్థానిక పీహెచ్సీ సమీపంలో నివాసం ఉంటున్న షేక్ భాషా అనే వ్యక్తికి చెందిన మేక ఉదయం తెల్లారేసరికి మేకను చంపి వింత జంతువు తినివేసినట్లు కనిపించడంతో గ్రామస్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇది అసలు వింత జంతువు పనేనా ? లేక ఎవరైనా కావాలని ఇటువంటి పనులు చేస్తున్నారా? అనే అనుమానాలు గ్రామంలో వినిపిస్తున్నాయి. క్షుద్ర పూజల భయం పట్టుకుని వారం గడవకుండానే ఇటువంటి ఘటన చోటు చేసుకోవడం గ్రామస్థులను మరింత భయాందోళనకు గురి చేస్తోంది.

పాస్‌పోర్టు పోయినది

PALATI RAMESH BABU అను నాకు విశాఖపట్టణం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు, ది. 20-03-2007 నెంబరు గల G1479305 పాస్‌పోర్టు మంజూరు చేసినారు. సదరు పాస్‌పోర్టు ది. 16-11-2023న శ్యామలనగర్ నుండి సాయినగర్ ఇంటికి వెళుతుండగా మార్గంమధ్యలో పడిపోయినది. పాస్‌పోర్ట్ ఎవ్వరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందించగలరని కోరుచున్నాను.

PALATI RAMESH BABU, S/o. balayogi, Flot No. 101, Sai Nagar, Morampudi, RAJAHMUNDRY

పాస్‌పోర్టు పోయినది

METTA INDIRA LAKSHMI KRISHNA VENI అను నాకు విశాఖపట్టణం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు, ది. 24-10-1989 నెంబరు గల V987115 పాస్‌పోర్టు మంజూరు చేసినారు. సదరు పాస్‌పోర్టు నెల క్రితం ప్రకాష్ నగర్ ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గంమధ్యలో పడిపోయినది. పాస్‌పోర్ట్ ఎవ్వరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు అందించగలరని కోరుచున్నాను.

METTA INDIRA LAKSHMI KRISHNA VENI , W/o. Sanath Kumar Reddy, # 74-7-1/2, Near Ladies Club, PrakashNagar, Rajahmundry

పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఈఆర్ఓ

విశాలాంధ్ర - కాకినాడ : నియోజకవర్గ ఈఆర్ఓ, నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు శనివారం పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. పోలీస్ లైన్ ఆవరణలోని 14, 15, 16 పోలింగ్ స్టేషన్లకు వెళ్లిన ఆయన అక్కడి సదుపాయాలను ఆరా తీశారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు, సమస్యల గురించి ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాల కొరత, సదుపాయాల కల్పనకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలపై ఆయన అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఏఈఆర్వోలు దొర, సీతాపతిరావు, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

గ్రామీణ జల సంఘాల ద్వారా జల జీవన్ పనులు

విశాలాంధ్ర - సీతానగరం: ఇక పై గ్రామీణ జల సంఘాల ద్వారా జల జీవన్ మిషన్ పనులు చేపట్టనున్నామని ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ అవినాష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామీణ అధికారులతో ఏఈ అవినాష్ సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎంపిడిఓ కె ఎస్ ఆర్ కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ ఇకపై గ్రామీణ ప్రాంతాలలో జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టబోయే పనులలో గ్రామీణ జల సంఘాల ద్వారా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సంఘాలలో డ్వాక్రా మహిళలు పంచాయతీ కార్యదర్శి ఉంటారని వీరు ద్వారా గ్రామాలలో కుళాయిలు, పైప్ లైన్ పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో, హౌసింగ్ ఏ ఈ రామారావు, డ్వాక్రా ఏ పి ఎమ్ మహలక్ష్మి, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

శిరోముండనం బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - సీతానగరం: శిరోముండనం బాధితురాలిని ప్రభుత్వం ఆదుకోవాలని బిసి నాయకుడు బర్ల బాబురావు అన్నారు. ఈ సందర్భంగా బాబురావు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పెదకొండేపూడి గ్రామానికి చెందిన కర్రి అభిరామ్ తన భార్య షేక్ ఆశను సమాజం సిగ్గుపడేలా శిరోముండనం చేసిన సంగతి అందరికి తెలిసిందే. ఈ దారుణానికి ఒడిగట్టిన అభిరామ్‌ను కొంత మంది అధికార పార్టీ నాయకులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి బాధితురాలికి 25 లక్షల రూపాయలు నగదు, జగన్ కాలనీలో ఇళ్ళ స్థలం నష్ట పరిహారం క్రింద చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన భర్త కుటుంబ సభ్యులను కూడా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇక పై ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్టంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మోహన మృతికి నివాళులు

విశాలాంధ్ర - మామిడికుదురు : మానేపల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ మహిళా నాయకురాలు, ఎంపీటీసీ మద్దుల మోహన మృతి టీడీపీకి తీరని లోటు అని పి గన్నవరం నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు అన్నారు. ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన మోహన కుటుంబ సభ్యులను శనివారం నగరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు జాలెం సుబ్బారావు మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీగా, సీనియర్ మహిళా నాయకురాలిగా మోహన పార్టీకి చేసిన సేవలు ఎనలేనివి అని కొనియాడారు. మహిళ కార్యకర్తగా పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి వీరవిధేయురాలిగా అందరి మన్ననల్ని పొంది నేడు భౌతికంగా దూరమవడం పార్టీకి తీరనిలోటని వాపోయారు. ఈ కార్యక్రమంలో నగరం టీడీపీ నాయకులు కోళ్ల సురేష్ బాబు, మొల్లేటి శ్రీనివాస్, రాయుడు శ్రీనివాస్, జాలెం వెంకటేశ్వర రావు, జాలెం రాజేష్, జాలెం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో కాన్సర్‌పై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలో గల ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్) కళాశాలలో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా కాకినాడ మెడికోవర్ ఆసుపత్రి వారిచే కాన్సర్ పై ఒక రోజు సదస్సు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్ తెలిపారు. ఈ సదస్సులో మెడికోవర్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ ప్రదీప్ భాస్కర్ మాట్లాడుతూ మానవ శరీరంలో కణములు అస్తవ్యస్తంగా పెరిగిపోవుట వలన శరీరంలో కణితులు ఏర్పడి అవి కాన్సర్‌గా రూపాంతరం చెందుతాయన్నారు. మానవ శరీరంలో ఎక్కడైనా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలియజేస్తూ..వివిధరకాల క్యాన్సర్లు వాటిని గుర్తించే అవకాశం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కళాశాల డీన్‌లు డాక్టర్ ఎ. రామకృష్ణ,డాక్టర్ సిహెచ్ రాఘవేంద్రన్ పాల్గొనగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చిట్టూరి రాంప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కళాశాల సిబ్బంది,విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కొవ్వూరు టిడిపికి మరో ఆశావాది

విశాలాంధ్ర -కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గం తెదేపా టికెట్ విషయంలో ఆశావహుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. 2009 నుంచి ఇప్పటి వరకు టికెట్ ఆశిస్తున్నా ఆయన కోరిక నెరవేలేదు. అయినా తెలుగుదేశం పార్టీ నిర్ణయాన్ని ఎప్పుడు ఎదిరించక పసుపు సైని కులు వలే పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా అందులో పాల్గొంటూ తనదైన మార్కును చూపిస్తున్నారు ఆయన పేరే మరపట్ల కళాధర్ చక్రవర్తి. ఈయన స్వగ్రామం కొవ్వూరు మండలం వేములూరు. ఇక ఈయన కుటుంబ నేపథ్యానికి వస్తే ఈయన తండ్రి రైల్వేలో ఉద్యోగం చేసేవారు. ఉద్యోగం చేస్తూనే గ్రామంలో ఎవరికి సమస్య వచ్చినా వారి వద్దకు వెళ్లి తన వంతు సహాయం చేసి సమస్య పరిష్కారానికి మార్గాలు చెప్పేవారు. ఆయన కుమారుడు చక్రవర్తి తన తండ్రి మార్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఒకవైపు సినీ రంగంలో రెండు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తూ మరోవైపు తన జన్మభూమికి సహాయం అందిస్తూనే ముందుకు కొనసాగుతున్నారు. చక్రవర్తి తల్లి వేములూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామానికి ఎన్నో సేవలు అందించి ఇటీవల స్వర్గస్తురాలయ్యారు. అదే విధంగా చక్రవర్తి కుటుంబంలో వ్యక్తులు జడ్పిటిసి తదితర పదవుల్లో తదితర పదవులను అలంకరించారు. ఈసారి మాల సామాజిక వర్గానికి చెందిన గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును వైకాపా కొవ్వూరు నుంచి బరిలో నిలబెట్టడంతో ఇప్పుడు మాల సామాజిక వర్గానికి చెందిన కళాధర చక్రవర్తికి టికెట్ కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలుస్తోంది.

పోడూరు ఎంపీపీ భర్త కన్నుమూత

విశాలాంధ్ర- పోడూరు: పోడూరు మండల పరిషత్ అధ్యక్షురాలు భర్త, మండల వైసిపి నాయకుడు సబ్బితి సాగర్ విజయవాడ ఎనికేపాడు లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసారు. గత నెలలో విజయవాడలో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు మండల నాయకులతో కలిసి బస్సులో వెళ్ళిన సాగర్ తిరిగి వస్తూ మధ్యలో బస్సుదిగి రోడ్డు దాటుతుండగా మోటార్ సైకిల్ ఢీ కొట్టటంతో తలకు దెబ్బ తగిలి ప్రమాదానికి గురయ్యారు. అప్పటినుండి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సాగర్ మృతి పట్ల ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, పోడూరు, కవిటం, సర్పంచులు యస్ సువర్ణరాజు, సిహెచ్ పూర్ణిమ, వైసిపి మండల నాయకులు పిల్లి నాగన్న, పోతుమూడి రామచంద్రరావు, తదితరులు సాగర్ మృతి పట్ల సంతాపం తెలిపారు.

9న జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-భీమవరం: ఆరోగ్య సంరక్షణ దిశగా అడుగులు వేద్దాం, ఫిబ్రవరి 09 వ తేదీన జరిగే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం చెయ్యాలని సంబంధిత అధికారులకు ఇన్‌చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబరులో ఫిబ్రవరి 09 వ తేదీ శుక్రవారం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులి పురుగుల నివారణలో భాగంగా ఒకటి నుండి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలు జిల్లాలో 3,25,385 మంది గుర్తించడం జరిగిందని, వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి, ప్రతి ఒక్కరు వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి పిల్లలు 51,649 మంది, ఒకటవ తరగతి నుండి పదవతరగతి వరకు 2,35,711 మంది, ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ మొదటి సంవత్సరం వరకు 38,025 మంది మొత్తం 3,25,385 మందికి ఫిబ్రవరి 09 వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల కార్యక్రమం రోజున ఆల్బెండజోల్ మాత్రలను నూటికి నూరుశాతం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు డియంహెచ్వో డాక్టర్ బి. భాను నాయక్, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బి. గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె. శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

ముద్దరబోయిన వెంటే మేముంటాం

విశాలాంధ్ర- చాట్రాయి : నూజివీడు నియోజకవర్గంలో గడచిన పదేళ్లుగా తెదేపాకి సేవలందించిన ముద్రబోయిన వెంటే మేముంటామని పార్టీ కార్యకర్తలు నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వర రావుకు మద్దతు తెలిపారు. తెదేపాలో గ్రూపు విభేదాలు నానాటికి పెరిగిపోయిన నేపథ్యంలో ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న కొలుసు పార్థసారధికి నూజివీడు శాసనసభ స్థానం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నిర్ణయించినట్లు ప్రచారం ఊపందుకున్న నేపథ్యంలో శనివారం చాట్రాయి మండలం కోటపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొడుకు మోదుగుమూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మోదుగుమూడి వెంకటేశ్వరరావు, శేఖర్, పుల్లయ్యషేక్ మీరావాలి, మద్దినేని శ్రీనివాసరావు,కంచర్ల మాధవరావు, తదితరులు నియోజకవర్గం కేంద్రమైన నూజివీడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వెళ్లి ముద్దరబోయిన వెంకటేశ్వరరావుకు తమ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో శ్రమించిన ముద్దరబోయిన వెంకటేశ్వరరావు కి వెన్నంటే తాము ఉంటామని ప్రకటించారు.

అద్వానీకి భారతరత్నపట్ల హర్షం

విశాలాంధ్ర - గణపవరం: భారత రాజకీయ క్షేత్రంలో సుదీర్ఘ జీవిత కాలం ప్రజలతో, పాలనతో జీవితాంతం కొనసాగించిన భారత మాజీ ఉప ప్రధాని ఎల్ కె అద్వానీకి భారతరత్న బిరుదు నందించిన భారతదేశ ప్రభుత్వం సముచిత గౌరవాన్ని కలిగించిందని మాజీ బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు రుద్దరాజు వెంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వి ఎస్ రాజు) అన్నపూర్ణమ్మ దంపతులు శనివారం అన్నారు. కార్యకర్తగా వారుతో కలిసి పని చేసినందుకు చాలా ఆనందదాయకంగా ఉందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-నరసాపురం: చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పి. రామరాజు అన్నారు. పట్టణంలోని 39వ బూత్ లో 39వ బూత్ కన్వీనర్ పట్టా మోహన్ బాబు షురిటి భవిష్యతుకు గ్యారింట్రీ కార్యక్రమం ఇంటింటికీ తిరిగి నిర్వహించారు. తెదేపా చంద్రబాబు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. సంవత్సరానికీ 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి, జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18సంవత్సరాలు నిండినా ప్రతి మహిళకు సంవత్సరానికీ రూ.18వేలు ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికీ రూ.15వేలు డిగ్రీ చదువుకుని ఉద్యోగం లేని వారికి యువగళం నిధికింద సంవత్సరానికి రూ.36వేలు ప్రతి ఇంటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, స్థానిక తెలుగుదేశం జనసేన పార్టీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రామకోటయ్య ఎఫెక్ట్

- బూరుగగూడెంలో డ్రైనేజీ నిర్మాణం

- గ్రావెల్ రోడ్లకు కొత్త కళ

విశాలాంధ్ర-చాట్రాయి: బూరుగగూడెం లో మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య ఎఫెక్ట్ తో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని గ్రావెల్ రోడ్లకు కొత్త కళ వచ్చిందని పలువురు చర్చించుకోవడం గమనార్హం.రామకోటయ్య బూరుగగూడెంలో గృహప్రవేశం చేసి 2వారాలు కాక ముందే బూరుగుగూడెంలో బూజు దులపడం మొదలయ్యిందని పలువురు అంటున్నారు.ఆ ఊరికే కొత్త కళ వచ్చిందని పలువురు అంటున్నారు.షుమారు 90 రోజుల క్రితం మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నూజివీడులో ప్రకటించారు. అప్పటి నుండి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. అంది వచ్చినప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటున్నారు. ఇటీవల నూజివీడు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభలో స్థానిక శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని దాని ప్రాధాన్యతను గురించి పనులు చేపట్టాలని కోరి నెలరోజులు పూర్తయిన సందర్భంలో చిన్నం రామకోటయ్య వందలాదిమంది తన అభిమానులతో కాలవ వెంట ర్యాలీని నిర్వహించారు.ఈనేపథ్యంలో చాట్రాయి మండలం లో అధికార పార్టీకి చెందిన ప్రముఖ నేత తన ప్రైవేట్ సంభాషణలలో రామకోటయ్య జగనన్నకు గుర్తు చేద్దాం కార్యక్రమం నిర్వహించడం పై చులకన భావంతో నోరు జారారు అనే విషయం రామకోటయ్య చెవిన పడడంతో కోపోద్రిక్తుడైన రామకోటయ్య వైసీపీకి కంచుకోట అయిన గ్రామంలో రాజకీయ చారిత్రక నేపథ్యం కలిగిన కీర్తిశేషులు గడ్డం సత్యనారాయణ రెడ్డి పాత ఇంటిని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేశారు. బురుగగూడెం గ్రామం నుండే తన రాజకీయ కార్యకలాపాలు ప్రారంభిస్తానని ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై జబర్దస్త్ టీం ప్రచారం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం కొయ్యలగూడెం మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. శనివారం కొయ్యలగూడెం మండలం కన్నాపురం, పొంగుటూరు, కొయ్యలగూడెం, బయన్నగూడెం గ్రామాలలో మోడీ నేతృత్వంలోని కేంద్ర, బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, గత 16 సంవత్సరాలుగా తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం ప్రచారాన్ని నిర్వహించింది. మొదట కన్నాపురం లోని పంచాయతీ కార్యాలయ సెంటర్లో జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోదిని, ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు ద్వారా సినీ గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు ద్వారా స్థానిక ప్రజలను అలరించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా సత్యనారాయణ, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఉభయగోదావరి జిల్లాలో తిరిగే నైతిక హక్కు లేదు

విశాలాంధ్ర-పోడూరు: ఉభయగోదావరి జిల్లాలో దాళ్వా పంట అమ్మకంలో రైతుల నుంచి జగన్ ప్రభుత్వం దోపిడీ చేసిన రూ.5వేల కోట్లను తిరిగి చెల్లించాలని, చెల్లించని యెడల ఉభయ గోదావరి జిల్లాలో జగన్ కు తిరిగే నైతిక హక్కు ఉండదని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఎమ్మెల్యే నిమ్మల చేపట్టిన రైతు పోరు బాట పాదయాత్ర రెండో రోజు శనివారం పోడూరు మండలం మట్టపర్రు గ్రామం నుంచి ప్రారంభమై పెనుమదం, రావిపాడు, నేరేడుమిల్లి, మేడపాడు, ఆర్య పేట మీదుగా యలమంచిలి చేరుకుంది. 25 కిలోమీటర్లు పొడవునా సాగిన రైతు పోరుబాట పాదయాత్రలో పెద్ద సంఖ్యలో రైతులతో పాటు టిడిపి జనసేన శ్రేణులు పాల్గొన్నారు. దారి మధ్యలో వరి ఆకుమడిలో రైతులు ఆగుతీత పనులు చేస్తుండగా ఎమ్మెల్యే రామానాయుడు ఆకుమడులోకి దిగి రైతులతో మమేకమై పనిచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామా నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం పరిపుష్టిగా అభివృద్ధి చెందాలంటే ఆరుగాలం కష్టపడి అందరికీ అన్నం పెట్టి కడుపు నింపే అన్నదాతలు టిడిపి జనసేన కూటమికి ఓటు వేసి గెలిపించాలని రైతు బిడ్డగా కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెన్మత్స రామభద్రారజు, దాసరి రత్నరాజు, బోనం నాని, పెచేట్టి బాబు, జీవి, దొమ్మేటి శ్రీను, దేవరపు దొరబాబు, కేత హరికృష్ణ, కడలి ఆంజనేయులు, పాలా నాగ లక్ష్మీ, విప్పర్తి శారద, తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రైతాంగానికి తీరని ద్రోహం

విశాలాంధ్ర-వీరవాసరం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగానికి తీరని ద్రోహం చేసిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల హరేరామ్ అన్నారు. రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ శనివారం మండలంలోని నవుడూరు సెంటర్లో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కాపీలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టనుందని, గతంలో మూడు వ్యవసాయ నల్ల చట్టాల ద్వారా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పడానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన జరిగిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, కనీసం మద్దతు ధరలు సీటు ప్లస్ 50% ఇస్తామని 2021 డిసెంబర్ 9వ తేదీన మోడీ ప్రభుత్వం రాతపూర్వక హామీ ఇచ్చింది కానీ దాన్ని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో రైతు కార్మిక వ్యతిరేక బడ్జెట్ నిరసిస్తూ ఈనెల 16వ తేదీన పెద్ద ఎత్తున జరగబోయే గ్రామీణ బందును పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహమూర్తి, మండల కార్యదర్శి తాళ్లూరి హరిహర లక్ష్మణ్, కమిటీ సభ్యులు యాళ్ల బండి నారాయణమూర్తి, వాసంశెట్టి ఆదినారాయణ, మొల్లి అప్పారావు, గజ్జి అప్పారావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏ రకంగా సిద్ధమై వచ్చినా మేము రెడీ

విశాలాంధ్ర - జగ్గంపేట : ఎన్నికల సమయంలో ఏ రకంగా సిద్ధమై వచ్చినా ఎదుర్కోవడానికి, తిప్పి కొట్టడానికి మేము రెడీగా ఉన్నామని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ సిద్ధం అంటున్నారు దేనికి సిద్ధమో తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంపదను దోచుకోవడానికి సిద్ధమా, మూడు రాజధానులు పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసినందుకు సిద్ధమా, మద్యం ద్వారా తాడేపల్లి ప్యాలస్‌కి ధన ప్రవాహం చేస్తున్నావని సిద్ధమా, ఎదురు తిరుగుతున్న అనేకమంది ప్రజాస్వామ్య వాదులను ఇబ్బందులు గురి చేస్తున్నందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణి బాబు, దాపర్తి సీతారామయ్య, పిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదవాడికి పట్టెడన్నం పెట్టేది టీడీపీ మాత్రమే

విశాలాంధ్ర - కాకినాడ : కరప మండలం కరప గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ద్వారా పేదలకు, బాటసారులకు ఉచితంగా అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కారునిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో పేదవారి ఆకలి తీర్చడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఐదు రూపాయలకే పేదవానికి అన్నం అనే కార్యక్రమం ప్రారంభించారన్నారు. ఈ అన్నా క్యాంటీన్ల ద్వారా ఎంతోమంది పేదవారు బాటసారులు, కూలీలు ఆకలి తీర్చుకునే వారని అటువంటి పేదవారి పాలిట అన్నపూర్ణ లాంటి అన్న క్యాంటీన్‌లను జగన్ కక్షపూరితంగా తొలగించి పేదవారి కడుపు కొట్టాడన్నారు.

సమరోత్సాహంతో కార్యకర్తలు

విశాలాంధ్ర - మండపేట : ప్రజా సంక్షేమం రాష్ట్ర అభివృద్ధితో ప్రగతి పథం వైపు పయనిస్తున్న వైయస్సార్సీపి ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని వైసీపీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు సమరోత్సాహంతో ఉరకలు వేస్తున్నారన్నారు. ఎన్నికల శంఖారావం పూరించడానికి ఏలూరు వేదికగా ఏర్పాటు చేసిన సిద్ధం బహిరంగ సభకు తరలివెళ్లేందుకు పార్టీ శ్రేణులు, తన అభిమానులు నియోజకవర్గం నుంచి వేలాదిగా బయలుదేరి వెళ్ళడానికి కనబరిచిన ఉత్సాహం చూస్తుంటే ఎన్నికల ముందే వైయస్సార్సీపి గెలిచినట్టుందన్నారు. స్థానిక వైఎస్సార్సీపీ కార్యా లయం నుంచి శనివారం వైసీపీ ప్రభుత్వం చేపట్టిన సిద్ధం బహిరంగ సభకు కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీ తోట ఆధ్వర్యంలో ఏలూరు బయలుదేరి వెళ్లారు.

జగ్గంపేట : దెందులూరు వద్ద సీఎం జగన్ నిర్వహించిన సిద్ధం సభకు శనివారం జగ్గంపేట నుండి వైసిపి శ్రేణులు బయలుదేరి వెళ్లారు. ఆ వాహనాలకు నరసింహం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం నుండి సుమారు 85 బస్సుల్లో 7500 మంది మేము సిద్ధం సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జాన్ వెస్లీ, వైసీపీ నాయకులు ఒమ్మి రఘురామ్, తోట రాంజీ, అత్తులూరి సాయిబాబు, పెద్దాడ రాజిబాబు, ఎస్‌ఎ గఫూర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కరపలో : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం మహాసభకు కాకినాడ రూరల్ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు ఆదేశాలు మేరకు కరప మండలం నుండి ఎంపీపీ పెంకి శ్రీ లక్ష్మీ సత్తిబాబు, జెడ్పీటీసీ వై. సుబ్బారావు, చింతా ఈశ్వరరావు, రొక్కాల గణేష్, బండే పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ప్రతి ఊరు నుండి ఒక బస్సు, కార్లలలో వేలాదిగా సిద్ధం మహాసభకు జనం తరలి వెళ్లారు. గ్రామ సర్పంచులు ,ఎంపీటీసీలు, డైరెక్టర్లు, గృహ సారథులు, వలంటీర్లు, పార్టీ ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించి, పార్టీ శ్రేణులను ఒకతాటిపై నడిపించేందుకు సిద్ధమయ్యారని ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చింతయేశ్వరరావు పేర్కొన్నారు.

చాగల్లు : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని దెందులూరు వద్ద జరిగే సిద్ధం సభకు వైసీపీ నేతలు శనివారం వైయస్సార్ సిపి పార్టీ కార్యాలయం వద్ద బయలుదేరారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ ప్రతిపక్షాల దుష్ట కూటమి యుద్ధానికి మేము సిద్ధం, మా ఊరు సిద్ధం అంటూ నినాదాలు చేశారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టి మోసగాళ్లను ఓడించడానికి మేము సిద్ధం, జగనన్నను మరింత మెజార్టీతో గెలిపించడానికి మేము సిద్ధం, మా ఊరు సిద్ధం అని నినదించారు. ఈ సిద్ధం కార్యక్రమానికి చాగల్లు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చెల్లింకుల మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు గారపాటి శ్రీనివాస్, ఆత్కూరు దొరయ్య, తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

దేవరపల్లి: ఏలూరు శివారు దెందులూరు సిద్ధం సభకు దేవరపల్లి మండలం నుండి వందలాది మంది వైసీపీ నేతలు, కార్యకర్తలు జగనన్న ఏలూరు సిద్ధం సభకు తరలి వెళ్లారు శనివారం ఉదయం బస్సులకు ఎంపీపీ కేవీకే దుర్గారావు పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కెవికె దుర్గారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన రెడ్డి రెండవ సభ ఏలూరు శివారులో జరుగుతోందని ఈ సభకు వైసీపీ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, వైసీపీ నేతలు దుగ్గిన గంగాధరరావు, కామిశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం : జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి సీఎం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి పరుపుల సుబ్బారావు అన్నారు. ఈ మేరకు ఏలూరులో జరిగే "సిద్ధం" సభకు ప్రత్తిపాడు నియోజవర్గం నుండి సుమారు 60 బస్సులు 70 కార్లలో వేలాదిగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరుపుల జెండా ఊపి సభకు వెళ్లే బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలంతా సీఎం జగన్‌ను గెలిపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనపర్తి : శనివారం దెందులూరు లో నిర్వహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి "సిద్ధం"బహిరంగ సభకు అనపర్తి నియోజకవర్గం నుండి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ శ్రేణులకు కరచాలనం చేసి వాహనాలకు జెండా ఊపి ప్రారంభించగా భారీ స్థాయిలో వాహనాలు తరలి వెళ్లడం జరిగింది.

కొవ్వూరు : దెందులూరు నియోజకవర్గం లో ఉభయగోదావరి జిల్లాలు కృష్ణాజిల్లా వైకాపాశ్రేణులతో శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభకు కొవ్వూరు నుంచి గోపాలపురం ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గం మూడు మండలాల నుంచి పార్టీ శ్రేణులు

సభకు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు కొవ్వూరు మండలం కాపవరం జంక్షన్ వద్ద జండా ఊపి బస్సులను తరలి వెళ్ళడానికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలి వెళ్లారు . అంతకు ముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

ఆదిత్య కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగములో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. రెండవ రోజు యూనివర్సిటీ ఆఫ్ పెట్రోనస్, మలేషియాలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డా ఇరైవన్ ఇలమ్ వరుతీ ఆన్లైన్‌లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పరిశోధన విభాగంలో మెలకువలని ఉదాహరణలతో వివరించారు. రెండవ రోజు కూడా అభ్యర్థులు ఎంతో ఉత్సాహంతో వారి పరిశోధన వివరాలను ప్రదర్శించారు. కాన్ఫరెన్స్ ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం శ్రీనివాస రెడ్డి, డీన్ అకాడమిక్స్ డా ఎస్ రమాశ్రీ విభాగాధిపతి డాక్టర్ ఎ.వానతి, డీన్ లు, వివిధ విభాగాలకు చెందిన విభాగాధిపతులు కో ఆర్డినేటర్ డాక్టర్ వి రవి కిషోర్ మరియు సీఎస్ సీ డిపార్ట్మెంట్‌కి చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కౌన్సిల్

విశాలాంధ్ర-తాళ్లపూడి : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ జనరల్ కౌన్సిల్ ఫిబ్రవరి 4 ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొవ్వూరు లోని హెలీ ఏంజెల్స్ హై స్కూల్ నందు నిర్వహించనున్నట్టు, జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికకానుందని తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు తాళ్లపూడిలో ఒక ప్రకటనలో తెలియజేసారు. ఇప్పటికే హెలీ ఏంజెల్స్ పాఠశాల వద్ద ఏర్పాట్లు పూర్తయినట్లు ఆయన చెప్పారు. ఈ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఉమ్మడి ప.గో.జిల్లా ఏపిటీఎఫ్ మాజీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సయిజ్ శాఖ పూర్వ మంత్రి కె ఎస్ జవహర్ ముఖ్య అతిధిగా, ఎన్నికల అధికారిగా రాష్ట్ర సంఘం నుండి కె నాగ సోమేశ్వరమ్మ, ఎన్నికల పరిశీలకులుగా షేక్ జిలాని, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర కార్యదర్శి బి ఏ సాల్మన్ రాజులు హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి అన్ని మండల, పట్టణ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కౌన్సిలర్లు, ఈ సి సభ్యులు, ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సిద్ధం సభకు తరలిన జనం

విశాలాంధ్ర-ఆచంట: ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు జగన్ దెందులూరులో జరుగుతున్న సిద్ధం సభకు ఆచంట మండల నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జగన్ విజయం సాధిస్తారని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసే వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఉల్లం రామానుజం,తప్పెట్ల వెంకట్రావు,మునవర్తి విజయ్ కుమార్,వస్కా ఉమేష్,ముడకల నానిబాబు, బాలిన వీరాస్వామి, కరెంట్ వెంకటేశ్వర రావు,బండి మహేష్,గుత్తుల రామకృష్ణ,బండి పద్మ మోహనరావు, కేతా రామకృష్ణ,మాముదూరి శ్రీనివాస్, చామన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే ముఖ్యమంత్రి జగన్ బహిరంగ సభకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వెళ్లారు. భీమవరం టౌన్, భీమవరం మండలం, వీరవాసరం మండలాల నుండి సుమారుగా 200 బస్సులలో, 100 కార్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. భీమవరం బైపాస్ రోడ్‌లో జెండా ఊపి బస్సుల ర్యాలీని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

కైకలూరు : కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ ఏలూరు జిల్లా దెందులూరు సిద్ధం బహిరంగ సభకు విచేస్తున్న సందర్భంగా పార్టీ క్యాడర్ లతో కలిసి ఏలూరు రోడ్లోని సిఎస్ఆర్ గార్డెన్స్ నుంచి బయలుదేరి వెళుతున్న బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ వెంట మేమంతా రావడానికి సిద్ధం అంటూ ప్రజలు,కార్యకర్తలు నినాదాలతో దెందులూరు కు పార్టీ క్యాడర్ల తో కలిసి బయలుదేరి వెళ్ల తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

పాలకోడేరు: నేను సైతం ఎన్నికలకు, ఎన్నికల ప్రచారానికి సైతం సిద్ధం ..సిద్ధం...అంటూ ప్రజలు, వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ముఖ్యమంత్రి జగన్ హాజరు అవుతున్న దెందులూరులో జరిగే బహిరంగ సభకు మండలం లోని చిన్న గ్రామాల నుంచి రెండు బస్సులు , పెద్ద గ్రామాల నుంచి మూడేసి బస్సుల్లో వెళ్ళారు. స్వంత వాహనాల్లో, బైక్ ల పైనా , ఆర్టీసీ బస్సు ల్లోనూ తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, జడ్పిటిసి పెద్దిశెట్టి లక్ష్మీతులసి సుబ్రహ్మణ్యం, సర్పంచులు ఛాంబర్ మండల అధ్యక్ష కార్యదర్శులు భూపతి రాజు వంశీకృష్ణంరాజు, నాయకులు కార్యకర్తలు,వలంటీర్లు అభిమానులు తరలి వెళ్లారు.

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికల శంఖారావానికి జన సమీకరణకు విద్యాసంస్థలను వ్యాపార సంస్థలను మూసివేసి విద్యార్థుల పరీక్షలను వాయిదా వేసి అధికార దుర్వినియోగానికి జగన్ సర్కార్ పాల్పడిందని మాజీ మంత్రి పితాని విమర్శించారు. ప్రభుత్వానికి అంతిమ గడియలు దగ్గర పడ్డాయన్నారు. అధికార దుర్వినియోగం అగ్నికి ఆహుతి అవుతుందని,ప్రజాస్వామ్య వారిగా ప్రజలను ఓటు అడుగుతున్నానని అధికార పార్టీకి ప్రజల్లోకి వెళ్లేందుకు మీరు సిద్ధమా... అని పితాని ప్రశ్నించారు. వైసిపి ఎమ్మెల్యేలు జగన్ కనుసన్నల్లో లేరని సీట్ల సర్దుబాట్లు పేరుతో ఎన్ని మార్పులు చేసిన అంతిమంగా ప్రజాస్వామ్య పరిరక్షణ..అవుతుందని ప్రజల ఆకాంక్ష అన్నారు. రాబోయేది తెలుగుదేశం, జనసేన కూటమి విజయం సాధిస్తుందన్నారు.

జనం కోసం పవన్-పవన్ కోసం మనం

విశాలాంధ్ర - కాకినాడ : నియోజకవర్గం రూరల్ మండలం సూర్యారావు పేట గ్రామం మైనర్ పేట ప్రాంతంలో జనం కోసం పవన్ -పవన్ కోసం మనం కార్యక్రమం ద్వారా ఉమ్మడి కార్యాచరణలో భాగంగా జనసేన నాయకులు సూర్యారావు పేట జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఉన్న జనసేన పార్టీ పిఎసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇన్‌చార్జి పంతం నానాజీ, తెలుగుదేశం నాయకులు గరికిన రమణ. గ్రామంలో పంతం నానాజీకి స్థానిక ప్రజలు వారి సమస్యలను విన్నవించారు. మంచినీరు పైపు లైను పంటకాలవలో నుండి రావడంతో కలుషితం అయిన నీరు వస్తోందని, డ్రైనేజీ వ్యవస్థ లేదని, పంచాయతీ సిబ్బంది కాలువలు శుభ్రం చేయడం లేదని, పరిశ్రమల నుండీ వచ్చే రసాయన రజను వల్ల కంటి చూపు కోల్పోయే పరిస్థితి ఉందని, పరిశ్రమ వ్యర్థలవల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు ఎల్లబోయిన రామకృష్ణ, మల్లె భాస్కర్, గరికిన సురేష్, సోదే ముసలయ్య, సురదా శ్రీను తదితరులు, జనసేన యువత మరియు తెలుగుదేశం నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.